సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 7,8,9 తేదీల్లో మెదక్ పట్టణంలో జరిగే సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సభల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అని పేర్కొన్నారు. కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మౌలాలి, కుమార్, అంజి, రాజేశ్వరి, గిరికుమార్ పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

చెన్నూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు డ్రగ్స్ నివారణ వాటి వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ పట్వర్థన్ మాట్లాడుతూ ప్రపంచంలో యువత ఎక్కు వగా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా దేశాభివృద్ధికి పాటు పడాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సర్వర్ పాషా, అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు ముకుంద్, శ్రీనివాస్, శిరీష, సంగీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి


జన్నారం, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతానికి కృషి చేస్తామని నేతకాని మహర్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. శుక్రవారం మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో గ్రామ గ్రామాన ఇంటింటా బీఆర్ఎస్ పేరిట పార్టీ తరుపున పోటి చేసిన వారికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సింగం రమేశ్, ఇమామ్, కాజు మియా, పద్మ, గంగాధర్ పాల్గొన్నారు.


ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జన్నారం, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): కవ్వాల టైగర్‌జోన్‌లోని జన్నారం రేంజ్ పరిధిలో గల బాదంపల్లి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎఫ్‌డీవో రామ్మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కవ్వాల్‌టైగర్ జోన్‌లోని అటవి ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాక్టర్లను రేంజ్‌కు తరలించారు.

ముగిసిన నామినేషన్లు

- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- గ్రామాల్లో ముమ్మరం కానున్న ప్రచారం
- ఈనెల 11,14,17 తేదీల్లో పోలింగ్





మంచిర్యాల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమైన ఘట్టం నామి నేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుమదిని గత నెల 25వ తేదీన షెడ్యూల్ విడుదల చేశారు. గ్రామ పంచాయతీల పాలన గత సంవత్సరం జనవరిలో ముగియగా, 20 నెలల సుదీర్ఘ సమయం తరువాత ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. జిల్లాలో 306 సర్పంచ్ స్థానాలతోపాటు వాటి పరిధిలోగల 2680 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ స్థానాల్లో బీసీలకు 23, ఎస్సీలకు 117, ఎస్టీలకు 29, జనరల్‌కు 137 స్థానాలను కేటాయించారు. అలాగే వార్డు సభ్యుల్లో స్థానాల్లో ఎస్సీలకు 803, ఎస్టీలకు 253, బీసీలకు 334, జనరల్ కేటగిరీకి 1290 స్థానాలకు కేటాయించారు.

● మూడు విడతల్లో నిర్వహణ....

గ్రామ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి విడుత ఎన్నికలు మంచిర్యాల నియోజక వర్గం పరిధిలోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో ఈ నెల 11వ తేదీన నిర్వహించనుండగా, నామినేషన్లను గత నెల 27 నుంచి 29న తేదీ వరకు స్వీకరించారు. అలాగే రెండో విడుత ఎన్నికలు బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని బెల్లంపల్లి, తాండూరు, నెన్నెల, భీమిని, వేమనపల్లి, కన్నెపల్లి, కాసిపేట మండలాల్లో ఈ నెల 14న నిర్వహించ నుండగా, నామినేషన్లను గత నెల 30 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు స్వీకరించారు. ఇక మూడో విడుత ఎన్నికలు చెన్నూరు నియోజకవర్గంలోని చెన్నూరు, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాల్లో ఈ నెల 17న నిర్వహించనుండగా, ఇదే నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

● రెండు విడతల్లో 5,479 నామినేషన్లు...

పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మొదటి రెండు విడతల్లో మొత్తం 204 పంచాయతీల్లోని 1812 వార్డులకు నామినేషన్లు స్వీకరించగా, సర్పంచ్ స్థానాలకు 1,276, వార్డు సభ్యుల స్థానాలకు 4203 నామినేషన్లు దాఖలయ్యాయి. మూడో విడుతలో చెన్నూరు నియోజక వర్గంలోని 102..

(తరువాయి 7లో)

డబ్బులిస్తేనే..బిల్లు మంజూరు

● ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరుకు లంచం డిమాండ్ ● ఏసీబీ చిక్కిన పంచాయతీ కార్యదర్శి



బెల్లంపల్లిలో పట్టుబడ్డ నగదుతో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్

బెల్లంపల్లి/కన్నెపల్లి డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇంటి పథకంలోనూ కొందరు అధికారులు లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేస్తున్నారు. బిల్లు మంజూరు కోసం డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. కొందరు అమాయకులు చేసేది లేక డబ్బులు ముట్టజెప్పి పని చేయించుకుంటున్నారు. కానీ కొందరు మాత్రం ఏసీబీ అధికారులను ఆశ్రయించి లంచావతారులను పట్టిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లపల్లి రాజ్‌కుమార్‌లు రూ. 5వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడికి మొదటి విడతలో భాగంగా రూ. లక్ష రావాల్సి ఉంది. అయితే ఆ బిల్లు మంజూరు కోసం బాధితుడు పంచాయతీ కార్యదర్శి గొల్లపల్లి రాజుకుమార్‌ను సంప్రదించాడు. బిల్లు మంజూరు చేయాలంటే రూ. 10వేలు తనకు ముట్టజెప్పాలని కార్యదర్శి డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేమని రూ.5 వేలు ఇస్తానని లబ్ధిదారుడు కార్యదర్శితో ఒప్పందం చేసుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారుల సూచనల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి బాధితుడి వద్ద నుంచి కార్యదర్శి రాజుకుమార్ రూ.5వేలు లంచం తీసుకుంటుండగా అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు..

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

మంచిర్యాల క్రైం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాస్కెట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్ మంచిర్యాల విద్యార్థులు, జూనియర్ కాలేజీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో అక్షిత్, అశ్విని, సుష్మిత, స్నేహ చైత్ర రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య వారినిఅభినందించారు. మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఈ సందర్భంగా డీఈవో అంజయ్య, కళాశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి బాబురావు అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

మహిళలకు అండగా షీటీం

మహిళా షీటీం ఎస్సై ఉషారాణి

మంచిర్యాల క్రైం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : మహిళల భద్రత కోసమే షీటీం పని చేస్తుందని, సమస్యలు ఉత్పన్నమైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని మహిళా షీటీం ఎస్సై ఉషారాణి అన్నారు. మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో షీటీంపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియాలో వేధింపులు, అసభ్య ప్రవర్తన వంటి ఘటనలు అరికట్టేందుకు షీటీం పని చేస్తుందన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, లేదా 112, 181 మహిళా హెల్ప్ లైన్ నంబర్ల ను విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. సమస్య ఎదురైనపుడు ధైర్యంగా పోలీసులకు సమచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి రక్షణ కల్పిస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ధైర్యాన్ని, షీటీంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది సతీష్, శ్రీలత, శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి



బాలుడికి బహుమతి అందిస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్ ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగ విద్యార్థులు ఎందులోనూ తీసిపోరని, వారిలోనూ ఎంతో ప్రతిభ దాగి ఉంటుందన్నారు. వారు తమ సామర్థ్యాలను నిరూపించుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో రన్నింగ్ రేస్, త్రోబాల్ వంటి విభాగాలలో పోటీలు నిర్వహించామన్నారు. ధైర్యాన్ని, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు సంస్థ పక్షాన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, స్పోర్ట్స్ చీఫ్ కోఆర్డినేటర్, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, క్రీడల గౌరవ కార్యదర్శి పాల్ సృజన్, కోఆర్డినేటర్ నర్సయ్య, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్ పాల్గొన్నారు.

అభ్యర్థులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలి



భీమారంలో అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ చంద్రయ్య

భీమారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులకు అసౌకర్యాలు కలగుకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. శుక్రవారం భీమారం, బూరుగుపల్లి నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు, తాగునీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి అభ్యర్థులకు కావాల్సిన ధృవపత్రాలను అందించాలన్నారు. అలాగే మండలంలోని భీమారం, మద్దికల్, బూరుగుపల్లి, ఖాజీపల్లి నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోహర్, జిల్లా వ్యయ పరిశీలకులు, ఆడిట్ అధికారి రాజశేఖర్‌లు పరిశీలించి రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట తహసీల్దార్ సదానందం, శ్రీరాంపూర్ సీఐ నవీన్, భీమారం ఎస్ఐ శ్వేత ఉన్నారు.

క్షుద్రపూజల కలకలం

చెన్నూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణంలోని కొత్తగూడెం కాలనీలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు శుక్రవారం స్థానికంగా భయాందోళనలకు గురి చేశాయి. కాలనీలోని సంపత్‌గౌడ్ అనే వ్యక్తి ఇంటి ప్రధాన ద్వారం ముందు ఎర్రటి వస్త్రంతో కూడిన మూట ఉండడాన్ని గమనించిన స్థానికులు సంపత్‌గౌడ్‌కు తెలియజేశారు. సంపత్ గౌడ్, అతని కుటుంబీకులు కొద్ది రోజులుగా తరుచూ అనారోగ్యానికి గురవుతుండడంతో మరో ప్రాంతంలోని తన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నాడు. స్థానికులు విషయం చెప్పడంతో సంపత్‌గౌడ్ ఇంటి వద్దకు చేరుకుని ఎర్రటి వస్త్రం మూట ఉండడాన్ని గమనించాడు. గుర్తు తెలియని వ్యక్తి మూటను ఉంచి క్షుద్ర పూజలు చేసినట్లుసీసీ కెమెరాలో రికార్డు కావడాన్ని గమనించాడు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ నుంచి మూటను తొలగించారు. ఈ మేరకు పోలీసులు విచారణ జరుపుతున్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

దండేపల్లి డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ-ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నెపల్లి, నంబాల, వెల్గనూర్, కాసిపేట, ద్వారక, ధర్మారావుపేట, పెద్దపేట, లక్ష్మీకాంతపూర్ గ్రామాని పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. బడుగు బలహీన వర్గ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటి అమలు చూస్తూ ప్రజా సంక్షేమంకు కృషి చేస్తుందన్నారు. ఈనెల 11న జరిగే పంచా యతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరిని భారీ మోజర్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి ప్రేమ్ చందు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

సీఐ శశిధర్‌రెడ్డి



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

మందమర్రిటౌన్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎవరైన విఘాతం కలిపిస్తే ఉపేక్షించే పరిస్థితి ఉండబోదని కఠిన శిక్షలు ఉంటాయని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మందమర్రి పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్ల కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల నియమాలను రౌడీషీటర్లు కూడ పాటించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటి చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా వెళ్లి ఏవైన గొడవలు పెట్టిన, ఆ పంచాయతీల్లోకి వెళ్లి ఎవరితోనైన మాట్లాడిన ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై మరిన్ని కేసులు నమోదు అవుతాయన్నారు. ప్రతీ ఒక్కరు డస్ అండ్ డోంట్స్ గురించి తెలుసుకోవాలన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకాలాపాలకు పాల్పడి ప్రజలను బెదిరించిన ప్రలోభాలకు గురి చేసిన అట్టి రౌడీషీట్ తొలగించే పరిస్థితి ఉండబోదని తెలిపారు. ఈ సమావేశంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

చెన్నూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణంలో శుక్రవారం రాత్రి స్థానిక స్వర్ణకార సంఘం, బీసీ సంఘాల నాయకులు అనుముల సాయి ఈశ్వర చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని చెప్పి మాట తప్పడంతో మనస్థాపం చెందిన సాయి ఈశ్వరచారి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యచేసుకున్నాడన్నారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వెంటనే సాయి ఈశ్వర చారి ఆశయాలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి

బీసీ సమాజ్ 'చాయ్ పే చర్చ'లో వక్తలు

శ్రీరాంపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని బీసీ సమాజ్ నాయకులు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ లోని ప్రగతి మైదానంలో "చాయ్ పే చర్చ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇవ్వకుండా రాష్ట్రవ్యాప్తంగా 17 శాతం, మంచిర్యాల జిల్లాలో ఏడు శాఆతం రిజర్వేషన్ కల్పించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 306 పంచాయతీలకుగాను కేవలం 23 సర్పంచ్ స్థానాలు బీసీలకు ఇవ్వడం సరికాదన్నారు. దీనివల్ల గ్రామస్థాయిలో బీసీలు రాజకీయంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తే రిజర్వేషన్లు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని హెచ్చరిం చారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడతూ, బీసీ భా వజాలాన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామస్థాయికి విస్తరిం చినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని, మన ఓటు మనకే వేసుకొని పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మంది బీసీలను గెలిపిం చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, బీసీ సమాజ్ నాయకులు వేముల కిరణ్, ఆడెపు సురేష్, తాటిపాముల సమ్మయ్య, ఎనగందుల వెంకటేష్, గాజుల సంపత్, చల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసేందుకు గిరిజనుల ఇక్కట్లు..

- దూరభారంతో అవస్థలు పడుతున్న ఓటర్లు
- దేవాపూర్‌లో అంతర్భాగంగా ఉన్న కొత్త గడ్‌పూర్
- బుగ్గగూడెం సమీపంలో కర్షల ఘట్టం
- ఆరు దశాబ్దాలుగా అవస్థలు...పట్టించుకోని అధికారులు

కాసిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిపాలన సౌలభ్యం మెరుగైన ప్రజాపాలన కోసం తండాలు, గిరిజన గూడాలను కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. కానీ ఆరు దశాబ్దాలుగా దూరభారంతో కొత్తగడ్‌పూర్, కర్షలఘట్టం గిరిజన గూడాల ప్రజలు మాత్రం ఓటు వేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రెండు గ్రామాలు కాసిపేట మండలంలో అంతర్భాగంగా ఉన్నప్పటికి ఓటు హక్కు వినియోగించుకోవాలంటే మాత్రం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. దీని వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవాపూర్‌కు ఆనుకుని ఉన్న కొత్తగడ్‌పూర్ హాజీపూర్ మండలంలో కొనసాగుతుండగా కర్షలగట్టం తాండూర్ మండలంలో కొనసాగుతుంది. వీరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నా, ఇక్కడి ప్రజలకు సమాచారం చేరవేయాలన్నా అధి కారులకు తలకు మించిన భారం అవుతుంది. కాబట్టి ఈ గ్రామాలను సమీప మండలాల్లో విలీనం చేయాలని కోరుతున్నారు.



కొత్తగడ్‌పూర్ ప్రజలు



కర్షలఘట్టం గ్రామం

● కొత్త గడ్‌పూర్ వాసులకు...

హాజీపూర్ మండలంలో కొనసాగుతున్న కొత్తగడ్‌పూర్ వాసుల కష్టాలు నేటికి వీడడం లేదు. విద్య, వైద్యం ఉపాధి కోసం, ఏ అవసరం వచ్చినా 60 కిలోమీటర్లదూరంలో ఉన్న హాజీపూర్ మండలానికి పరిగెత్తాల్సి వస్తుంది. కొత్తగడ్‌పూర్ హాబిటేషన్ చిన్న గోపాల్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుంది. ఏ ఎన్నికలు వచ్చిన పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. బస్సులో వెళ్లాలంటే కాసిపేట, మందమర్రి, మంచిర్యాల మండలాలను దాటి హాజీపూర్ మండల కేంద్రం నుంచి చిన్న గోపాల్‌పూర్‌కు వెళ్లాలి. ఒక వేళ కాలినడకన వెళ్లాలంటే అడవి మార్గం గుండా 12 కిలోమీటర్లు నడవాలి. ఎన్నికలు వచ్చిన ప్రతి సారి ఇలాంటి అవస్థలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలప్పుడు అన్ని రాజకీయ పార్టీల నాయకులు వచ్చి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి మమ్మల్ని మోసం చేస్తున్నారని ఈ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. పింఛన్ కోసం చిన్న గోపాల్‌పూర్‌కు వెళ్లాలంటే వృద్ధులు కాలినడకన వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. బస్సులో వెళితే వ చ్చిన పింఛన్ సగం చార్జీలకే పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25 కుటుంబాలు, 58 మంది ఓటర్లు ఉన్న కొత్తగడ్‌పూర్ మండలాన్ని సమీప మండలంలో కలపాలని ప్రజలు కోరుతున్నారు.

● కర్షలఘట్టాన్ని వెంటాడుతున్న కష్టాలు...


తాండూర్ మండలంలో కొనసాగుతున్న కర్షలఘట్టాన్ని కూడా కష్టాలు వెంటాడుతున్నాయి. 22 కుటుంబాలు 54 మంది ఓటర్లు ఉన్న ఈ గిరిజన గూడం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. మా గ్రామాలకు మొక్కు బడిగా వచ్చే అధికారులే తప్ప సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలంటే బెల్లంపల్లి మండలం దాటి తాండూర్ మండలానికి వెళ్లాలి. ఇప్పుడు వచ్చిన పంచాయతీ ఎన్నికలకు సైతం తాండూర్ గ్రామపంచాయతీకి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలి. లేదా కాలినడకన అడవి మార్గం గుండా అంకుశం గ్రామపంచాయతీ దాటి తాండూర్ పంచాయతీకి వెళ్లాల్సి వస్తుంది. వర్షాకాలంలో మండల కేంద్రానికి పని నిమిత్తం వెళితే వాగులు ఉప్పొంగి రెండు రోజులు బంధువుల ఇళ్లలో తల దాచుకుంటున్నాం. తమ గిరిజన గూడాన్ని సమీప మండలంలో కలపాలని స్థానికులు కోరుతున్నారు.

దూరం వెళ్లి ఓటు వేయడం కష్టంగా ఉంది

సోయం మహదు, కొత్తగడ్‌పూర్



మా గూడెం నుంచి చిన్న గోపాల్‌పూర్‌కు పోయి ఓటు వేయాలంటే చాలా కష్టంగా ఉంటుంది. ఒకప్పుడు కాలినడకనతోని పోయి ఓట్లు వేసే వాళ్లం. అడవి గుండా కాలినడకన వెళ్లేటప్పుడు పులులు కూడా కని పించేవి. కానీ భయపడకుండా వెళ్లి ఓట్లు వేసినం. కానీ ఇప్పుడు అంతదూరం వెళ్లలేకపోతున్నాం. మా ఊరిలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి. కుదిరితే మాగూడాన్ని దగ్గర మండలంలో కలపాలి.



ఉప సర్పంచ్ పదవి.. ఉత్తదేమీ కాదు

- పలు పంచాయతీల్లో ఆ పదవికీ యమ డిమాండ్
- ఇప్పటి నుంచే మంతనాలు
- రిజర్వేషన్ కలిసిరాని చోట మారుతున్న వ్యూహాలు

కౌటాల/వాంకిడి/బెజ్జూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ స్థానం కూడా హాట్ కేక్ అవుతోంది. ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతునిస్తున్న పార్టీలు ఒక సర్పంచ్ స్థానాన్ని మాత్రమే గెలుచుకోవడం వల్ల ప్రయోజనం లేదని, ఉప సర్పంచ్ స్థానాన్ని కూడా దక్కించుకుంటే గెలుపునకు పరిపూర్ణత సిద్ధిస్తుందని భావిస్తున్నారు. ఇందు కోసం ఉప సర్పంచ్ స్థానాలపై కూడా ప్రధానంగా గురిపెడుతున్నాయి. దీనిని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌ను కూడా కైవసం చేసుకోక పోతే పార్టీలు రాజకీయంగా ప్రతికూలతను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కూడా అధికారాలు ఉండడమే ఈ పదవికి అంత క్రేజ్. ముఖ్యంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఉండడం ఈ పదవి డిమాండ్‌ను పెంచింది. ఉప సర్పంచ్‌ను ఎన్నుకునేది వార్డు సభ్యులే అయినందు వల్ల ఈ వార్డు సభ్యుల పదవు లకు పోటీ తీవ్రంగా ఉంది. రాజకీయంగా పార్టీల నుంచి గట్టి మద్దతు ఉన్న వారు వార్డు పదవుల్లో సైతం గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు.

అనుకూలంగా రాని చోట్ల..

ఉన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రాని చోట్ల నాయకులు వ్యూహం మార్చుకుం టున్నారు. సర్పం చ్ కాక పోయినా చెక పవర్ ఉన్న ఉప సర్పంచ్ పదవిని దక్కించుకొ ని ఊరిని ఏలుదామని పథకాలు రచించుకుంటున్నారు. ఆయా రిజర్వేష న్లకు చెందిన వెంట ఉండేవారు. చెప్పిన మాట వినే అనుచరుడు, లేదంటే అతడి సతీమణి సర్పంచ్‌గా బడిలోకి దింపి గెలిపించుకునేందుకు ఏరాపట్లు చేసుకుంటున్నారు. మొదటి, రెండో విడత ఎన్నికల నామినేషన్లలో ఇదే జరిగింది. సర్పంచ్ నుంచి వార్డు సభ్యుల వరకు అనువైన వారిని ఎంపిక చేసుకునేందుకు నేతలు రాత్రింబవళ్ల సమాలోచనలు చేస్తున్నారు. ఉప సర్పంచ్ కావా లంటే వార్డు సభ్యులే కీలకం కానున్నారు.

మహిళా సర్పంచ్‌లు ఉన్న చోట..

మహిళా సర్పంచ్‌లు గెలిచిన పంచాయతీల్లో ఉప సర్పంచ్‌గా గెలుపొంది ఆధిపత్యం చెలా యిం చవచ్చనే ఉద్దేశ్యంతో పలుకుబడి కలిగిన నేతలు వార్డు సభ్యులుగా బరిలోకి దిగుతున్నారు. 50 శాతం సర్పంచ్ స్థానాలు మహిళలకు కేటాయిం చారు. పాలక వర్గ సమావేశాలకు సర్పంచ్ గైర్హా జరు అయిన సందర్భాల్లో ఉప సర్పంచ్ అధ్యక్షతనే నిర్వహిస్తారు. విధుల వినియోగంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచకు చెక్ పవర్ ఉంటుంది. దీంతో మేజర్ గ్రామపంచాయతీల్లో వార్డు సభ్యుల పదవులకు రూ.లక్షల్లో వెచ్చించేందుకు అభ్యర్థులు వెనకాడని పరిస్థితి ఉంటుంది.

వార్డు సభ్యుడిగా..

సర్పంచ్‌గా పోటీ చేయాలని భావించిన కొందరు నాయకులకు రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో వార్డు సభ్యుడిగా గెలుపొంది ఉప సర్పంచ్‌గా గెలుపొందాలని బావిస్తున్నారు.. వారికి రిజర్వేషన్ అనుకూలించిన వార్డు నుంచి పోటీకి దిగుతున్నారు. పంచాయతీలో సర్పంచ్‌కు, ఉప సర్పంచ్‌కు జా యిం ట్ చెక్ పవర్ ఉండడంతో పోటీ తీవ్రతర మైంది. ఇక సర్పంచ్ అభ్యర్థులకు తలనొప్పిగా మా రింది. ఏ అభివృద్ధి పని జరిగినా చెక్‌పై ఉప సర్పంచ్ సంతకం కచ్చితంగా పెట్టాల్సి రావడంతో సర్పంచ్ అక్రమాలకు తావుండదు. సంతకం చేయక పోతే బిల్లు పాస్ అయ్యే అవకాశం తక్కువ. ఉన్నతాధికా రులకు ఫిర్యాదులు ఎక్కువగా వెళ్లే అవకాశం ఉంది. అభివృద్ధి చేయాలన్న ఇద్దరు కలిసి కట్టుగా ఉండాలి. సంయుక్తంగా పని చేయాలి. సర్పంచ్‌కు దాదాపు సమానమైన ప్రోటో కాల్ ఉంటుంది. ఇదే అదునుగా భావించిన కొంద రు సర్పంచ్ అభ్యర్థులు గెలిచిన వెంటనే తమకే ఉప సర్పంచ పదవి వచ్చేలా చక్రమం తిప్పుతానని ఆశ చూపి వారిని ప్రలోభా లకు గురి చేయడం ద్వారా తాము గెలువడానికి పావులు కదుపుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీలకు కేటాయంచిన స్థానాల్లో ఈ ఎత్తుగడులు ఎక్కువగా కొనసాగుతున్నాయి.

ఎన్నిక ఇలా..

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఫలితాలు మధ్యాహ్నంలోగా వెలువడనున్నాయి. ఆ వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తారు. ఉప సర్పంచ్‌గా పోటీ చేసేవారు ముందుగా నామినేషన్లు దాఖలు చేయడం వారిని వార్డు సభ్యుల్లో ఒకరు బలపర్చడం వంటి తతంగం ముగిసిన తరువాత ఎన్నికలను నిర్వహిస్తారు. వార్డు సభ్యులు చేతులె త్తడం ద్వారా ఎంపిక నిర్వహిస్తారు. ఎవరికి అనుకూలంగా ఎక్కువ మంది వార్డు సభ్యులు చేతులెత్తితే ఆ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటిస్తారు. ఒక వేళ ఇద్దరికి సమాన మద్దతు ఉన్నప్పుడు టాస్ ద్వారా గెలుపును నిర్ణయిసారు.

విధులు, బాధ్యతలు..

సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌కు విధులు, బాధ్యతలు ఉంటాయి. ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ సమావేశాల్లో పాల్గొనడం, సర్పంచ్‌కు సహాయం చేయడంతో పాటు సర్పంచ్ లేనప్పుడు విధులు నిర్వహిస్తారు. పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా జరిగేట్లు చూడడం, రోడ్లు, మురుగు కాలువలు, వంతెనలు, బావుల నిర్మాణం, నిర్వహణ వంటి ప్రజా పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షిస్తారు. గ్రామాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయడం, వాటి నిర్వహణ బాధయతలను కూడా పర్యవేక్షిస్తారు. గ్రామాల్లో ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తారు. పంచాయతీకి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తారు.

నలుగురి బైండోవర్



తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న పోలీసులు

హాజీపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేరచరిత్ర కలిగిన నలుగురిని హాజీపూర్ ఎస్ఐ స్వరూప్‌రాజ్ తహసీల్దార్ ముందు శుక్రవారం బైండోవర్ చేశారు. పలు కేసుల్లో అభియోగం ఉన్న మల్లేష్‌గౌడ్, రాజు, రాజయ్య, వెంకటయ్యలను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు నమోదైన వారిని షరతులతో కూడిన బైండోవర్ చేస్తున్నట్లు, వారి ప్రవర్తనపై నిఘా ఉంచినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి



రాజలింగు(ఫైల్)

లక్షెట్టిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గత నెల ఇటిక్యాల గ్రామ శివారులోని రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎంబడి రాజలింగు(51) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు. ఎస్సైతో పాటు కుటుంబీకుల కథనం ప్రకారం రాజలింగు స్వస్థలం అంకత్‌పల్లి గ్రామం కాగా నవంబర్ 5వ తేదీన ఉదయం వాకింగ్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా లక్షెట్టిపేట నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న కారు వెనుకనుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కుటుంబీ కులకు సమాచారం ఇవ్వడంతో పాటు మంచిర్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. నెల రోజుల పాటు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఈనెల 4వ తేదీన రాత్రి మృతి చెందాడు. రాజలింగుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

నస్పూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్‌కు చెందిన పురాణం రాంచందర్ ఇంట్లో గత నెల 30న రాత్రి జరిగిన చోరీ కేసులో శుక్రవారం ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఉపేందర్ రావు తెలిపారు. రాంచందర్ ఇంటి నిర్మాణం చేస్తూ పక్కన ఉన్న షెడ్‌లో నివాసం ఉంటున్నాడు. ఇంటి నిర్మాణానికి అవసరమైన రూ. 94 వేల నగదును చిన్న ఇనుప పెట్టెలో పెట్టి షెడ్‌లో దాచిపెట్టాడు. మరుసటి రోజు (ఈ నెల 1న) ఉదయం లేచి చూసే సరికి పెట్టె కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి దొంగతనం కేసును చేధించారు. మంచిర్యాల పట్టణం ఒడ్డెర కాలనీకి చెందిన బోసు తరుణ్, ఉప్పల రాకేష్, సంజయ్‌లుగా గుర్తించినట్లు ఎస్సై ఉపేందర్ రావు తెలిపారు. శుక్రవారం ఉప్పల రాకేష్, బోసు తరుణ్‌లను అరెస్టు చే యగా సంజయ్ అలియాస్ చిన్ని పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 70 వేల నగదును స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న సంజయ్ అలియాస్ చిన్ని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఆవుల మెడల్లో చెప్పుల దండలు

- గ్రామస్థుల ఆగ్రహం

వేమనపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి బంజరుదొడ్డిలో ఉన్న 14 ఆవుల మెడలకు గుర్తు తెలియని వ్యక్తులు చెప్పులు కట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. శుక్రవారం గ్రామస్థులు ఆవుల మెడలో ఉన్న చెప్పుల దండలను చూసి విస్మయానికి గురయ్యారు. ఆవుల మెడల్లో ఈ విధంగా దుండగులు చెప్పులు వేయడంతో గ్రామస్థులు, బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కంపెల అజయ్‌కుమార్ మాట్లాడుతూ పంట పొలాల్లో ఆవులు మేసినట్లు అయితే యాజమానులకు అప్పగించాలే తప్ప ఈ విధంగా గోమాతను అవమానించడం సిగ్గు చేటన్నారు. గోమాతను అవమానించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. ఆవులను అవమా నించిన వారిపై చట్టరీత్యచర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఆవుల మెడలో ఉన్న చెప్పులను తొలగించారు.

రైసుమిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

జైపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందారం, కుందారం. టేకుమట్ల, గ్రామాల్లో గల రైసు మిల్లుల్లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రామారావుపేట గ్రామ శివారులోలోని ఓ ఇండస్ట్రీస్‌లో గతంలో ధాన్యం కొనుగోళ్లలో రూ. 1.39 కోట్ల అవినీతి జరగగా అధికారుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిపై కేసు నమోదు కాగా ఓ సీఐ, ఇద్దరు వ్యవసాయాధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ అవినీతిపై లోతుగా విచారిస్తున్న అధికారులు తాజాగా రైసుమిల్లులపై విచారణ చేపట్టారు. సెంటర్ నుంచి కొనుగోలు చేసిన సన్నరకం వడ్లను దొడ్డు వడ్లుగా మార్చారని విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది. ఈ విషయంపై అధికారులు లోతుగా విచారణ చేపడుతున్నారు.

దాడి కేసులో నిందితుడి అరెస్టు

తాండూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయి సృజన్‌గౌడ్‌పై దాడి చేసి గాయపర్చిన కేసులో కాయిత శ్రీనిఖిల్ అనే యువకుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఐబీ తాండూర్‌లో జరిగిన గొడవలో పూర్తి స్థాయిలో విచారించి సృజన్‌గౌడ్ ఫిర్యాదు మేరకు శ్రీనిఖిల్‌ను అరెస్టు చేశామన్నారు. శ్రీనిఖిల్‌పై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు, గొడవలకు దూరంగా ఉండాలన్నారు.

పాముకాటుతో రైతు మృతి

మందమర్రిరూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన కంది ముకుంద రెడ్డి(60) రెండు రోజుల క్రితం పాముకాటుకు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చిర్రకుంట గ్రా మంలోని తన పొలంలో వరిపంట కోస్తుండగా పాము కాటేసిందని తెలిపారు. గమనించిన తోటి రైతులు చికిత్సకోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే రెండు రోజులు చికిత్సపొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారని తెలిపారు. ముకుందరెడ్డి అన్నకొడుకు నరేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ముగిసిన మూడో విడత నామినేషన్లు



భట్టుపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఆసిఫాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం మూడో విడత సర్పంచ్, వార్డు స్థానాల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. మూడో విడతలో జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రెబ్బన, తిర్యాణి మండలాల్లోని 108 సర్పంచ్ స్థానాలకు, 938 వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. బుధ, గురువారల్లో ఆయా మండలాల పరిధిలో మొత్తం సర్పంచ్ స్థానాలకు 226, వార్డు స్థానాలకు 711 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసేందుకు పోటీ పడ్డారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది. దాఖలైన నామినేషన్లను శనివారం అధికారులు పరిశీలించనున్నారు. డిసెంబరు 9న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. డిసెంబరు 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం ట వరకు ఆయా మండలాల పరిధిలోని సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. కాగజ్‌గర్ మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా సర్పంచి బరిలో ఉండే అభ్యర్థులు, వార్డు సభ్యులు తమ నామినేషన్లను సంబంధిత క్లసర్ అధికారులకు అందజేశారు. చివరి రోజు కావటంతో ఉదయం 10 గంటల నుంచి పోలీసుల గట్టి బందోబస్తు నిర్వహించారు. ఐదు గంటల వరకు క్లస్టర్ గేట్లను మూసివేసి లోపల ఉన్న అభ్యర్థుల ద్వారా దరఖాస్తులు తీసుకున్నారు. రాత్రి 8 గంటల వరకు కూడా నామినేషన్లను అధికారులు తీసుకున్నారు. భట్టుపల్లి, వంజీరి, నజ్రూల్‌నగర్ క్యాంపుల్లో రాత్రి 8 గంటల వరకు కూడా కొనసాగింది. చివరి రోజు అధిక నామినేషన్లు రానున్న నేపథ్యంలో అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. ప్రతి కేంద్రం వద్ద పికెటింగ్ నిర్వహించారు. గుంపులు గుంపులు లేకుండా చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ, రూరల్ సీఐ ఆధ్వర్యంలో ఎస్సై, సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు.

పోషకాహారంపై పర్యవేక్షిస్తాం

ఆసిఫాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమరం భీం ఆసఫాబాద్‌లలో గిరిజన పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐటీడీఏ పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నామని ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నారని తెలిపారు. ఈ యాప్‌లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఎప్పటికపుడు పరిష్కరి స్తామని పేర్కొన్నారు. ఆహారంలో నాణ్యత, పరిశుభ్రత నిర్ధారించడానికి ఫోటోలను అప్‌లోడ్ చేసిన తరువాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషీ స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడంతో భోజనంలో ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని ఐటీడీఏ పీవో తెలిపారు.


బాధిత కుటుంబానికి పరామర్శ

కాగజ్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గన్నారం గ్రామానికి చెందిన కార్తీక్ అనే యువకుడు ప్రమాదంలో గాయపడి శుక్రవారం మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం బైక్‌పై వెళ్లుతున్న క్రమంలో ట్రాక్టర్ ఢీకొట్టడంతో కార్తీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. శుక్రవారం అంత్యక్రియలు గన్నారంలో నిర్వహించారు. ప్రవీణ్‌కుమార్ కార్తీక్ పాడె మోశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

నామినేషన్ విత్‌డ్రా చేసుకోండి

- లేదంటే తీవ్ర పరిణామాలు
- దళం పేరుతో ఉత్తరం

కౌటాల (చింతలమానేపల్లి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లిలో గ్రామ సర్పంచ్ నామినేషన్ వేసిన అభ్యర్థి నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని దళం పేరుతో ఓ ఉత్తరం రావడం కలకలం రేపింది. రన్‌వెల్లి సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మద్దతుతో జాడి దర్శన అనే మహిళ నామినేషన్ వేసింది. దర్శన మామ బాబు పశువుల కాపరి కావడంతో పశువులు మేపేందుకు ప్రాణహిత కెనాల్ వద్దకు వెళ్లాడు. గురువారం సాయంత్రం సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తి బాబు తలకు తుపాకి గురి పెట్టి తాను ఇచ్చిన ఉత్తరాన్ని కొడుకు రంజిత్ (దర్శన భర్త)కు ఇవ్వాలని బాబును బెదిరించాడు. బాబు భయంతో ఊర్లోకి పరిగెత్తి కుటుంబ సభ్యులకు విషయం తెలిపాడు. దీంతో వారు కౌటాల సీఐ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. సీఐ సంతోష్ శుక్రవారం రన్‌వెల్లి గ్రామానికి వెళ్లి దర్శన, ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో కావడంతో లోతుగా దర్యాప్తు చేపడుతున్నామని, ఎలాంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని బందో బస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రన్‌వెల్లి గ్రామానికి వెళ్లి సర్పంచ్ అభ్యర్థి దర్శన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం పోలీసులు గ్రామంలో కవాతు నిర్వహించారు.



దళం పేరుతో వచ్చిన లేఖ

దళం పేరుతో వచ్చిన లేఖలో ఇలా..

ఎలక్షన్‌లో పోటీ చేసే వారు నామినేషన్ లోపే రెండు లక్షలు ఖర్చు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు కోసం నోటు ఇచ్చి గెలవాలనుకుంటున్నారు. అందు కోసం మీకు హెచ్చరికగా ఉత్తరం రాస్తూ నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాలని మా దళం హెచ్చరిక. నాకు ప్రజల ఆదరణ ఉందని, ప్రజలతో గాని పోలీసులను గాని సంప్రదిస్తే తదుపరి పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని రాశారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మందమర్రిటౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యాజమాన్యం నిర్దేశిస్తున్న ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించేందుకు కృషి చేయాలని ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు కంది శ్రీనివాస్, కేకే5 గని ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ అన్నారు. ఏరియాలోని కేకే5 గనిపై శుక్రవార ం నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఉత్పత్తి లక్ష్యానికి కేవలం మూడు నెలలే సమయం ఉన్నందున ఉద్యోగులకు హ్యాండ్‌గ్లౌజ్‌లతో పాటు ఉపరితలంపై వాట్‌స్ప్రే కాంకర్ ఏర్పాటు చేయాలన్నారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అర్హత ఉన్నటువంటి ఉద్యోగులకు చలికోట్లు ఇవ్వాలని కోరారు. . ఎన్నో సంవత్సరాలుగా ఎస్‌డీఎల్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. నాణ్యమైన ఉత్పత్తి పరికరాలను అందజేయాలని అన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనే ఏకైక లక్ష్యంగా తాము గుర్తింపు సంఘంగా పోరాడుతామని చెప్పారు. ఉద్యోగ హక్కుల సాధన కోసం ఎలాంటి త్యాగాలకైన సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము తెలియజేసజిన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికులపై మోపుతున్న పనిభారాన్ని తగ్గించాలన్నారు. గనికి వచ్చే పాలచెట్టు దగ్గరి నుంచి గని వరకు గంటసమయం ఉన్న రోడ్డు పూర్తిగా పాడైపోయిందని వెంటనే దానికి మరమ్మత్తులు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గని మేనేజర్ శంబునాథ్‌పాండేకు అందజేశారు. కార్యక్రమలో నాయకులు సోమిశెట్టి రాజేశం, ప్రేమ్‌లాల్, కొండయ్య, శ్రీనివాస్, నరేందర్, హెమచందర్, భుక్య తిరుపతి, రేగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీల్లో ఈపీ ఆపరేటర్లుగా మహిళలకు అవకాశం

శ్రీరాంపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఈపీ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తించేందుకు జనరల్ అసిస్టెంట్, బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు అవకాశం కల్పించేందుకు శుక్రవారం సింగరేణి యాజమాన్యం ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను చేపట్టింది. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఈ ప్రక్రియను నిర్వహించింది. ఈపీ ఆపరేటర్ పోస్టులకు సింగరేణివ్యాప్తంగా 43 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 35 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఎంపికల ను జీఎం(సీపీపీ) ఎ. మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) ఎలిషా, సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్, జీఎం(హెచ్ఆర్‌డీ) ఆర్. విజయ ప్రసాద్, జీఎం(ఎంఎస్) రవి చేప ట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీఎండీ ఆదేశాల మేరకు ఓసీపీలలోని భారీ యంత్రా లపై ఈపీ ఆపరేటర్లుగా పనిచేసేందుకు మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసి ఎంపిక చేశామన్నారు. మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ నుంచి హెవీ గూడ్స్ వెహికిల్, హెవీ మోటార్ వెహికిల్ విభాగంలో 30 రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరీ-5 డిసిగ్రేషన్‌తో పోస్టింగులు ఇస్తామని తెలిపారు. భారీ యంత్రాలపై ఈపీ ఆపరేటర్లుగా ఓసీపీలలో పనిచేసే అవకాశం సింగరేణి చరిత్రలో మహిళలకు తొలిసారి కల్పించామని తెలిపారు.



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు ఎంపిక

దండేపల్లి డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం రెబ్బనపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జె రాంచరణ్ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ బాడ్మింటన్ పోటీకి ఎంపికైయ్యారు. రెబ్బనపల్లి పాఠశాలోని 6వ తరగతి చదువుతున్న రాంచరణ్ మంచిర్యాల జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించి అంత్యంత ప్రతిభ కనబరడంతో ఎంపికైనట్లు ఇన్‌చార్జి విద్యాధికారి మంత్రి రాజు, ఇన్‌చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రూపచారి, పీడీ గాజుల శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 6నుంచి 8 వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటాడు.

బాలిక కుటుంబానికి పరామర్శ

దండేపల్లి డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలంలో గత నెల 24 అదృశ్యమై హత్యకు గురైన ఆరేళ్ల చిన్నారి కుటుంబాన్ని శుక్రవారం డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పరామర్శించారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చూస్తామన్నారు. ఆమె వెంట రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాసిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సోనాపూర్‌పంచాయతీకి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోనాపూర్ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచు అభ్యర్థి చొక్కారావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ కండువాలు కప్పి ఆహ్వానిం చారు.

సెయింట్ జాన్స్‌లో సైన్స్ ఎగ్జిబీషన్

రామకృష్ణాపూర్ ,డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో జరుగుతున్న సైన్స్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సైన్స్ ఎగ్జిబీషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబీట్స్‌తో పాల్గొన్నారు. ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వంటి విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు.

పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు, ప్రిన్సిపాల్ పొన్నల సుమన్, డైరెక్టర్ పొన్నాల వినయ్‌లు విద్యార్థులు సృజనాత్మకతను అభినందించారు.

అధికారుల పాత్రే కీలకం

- ఎన్నికలు ముగిసే వరకు రేయింబవళ్లు డ్యూటీ
- నామినేషన్ల నుంచి ఫలితాల వరకు నిరంతర పర్యవేక్షణ
- ప్రవర్తన నియమావళి అమలుకు విశేష కృషి

నెన్నెల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఆద్యంతం జవాబుదారీతనంతో పని చేయాల్సి ఉంటుంది. ఎన్నికలను సజావుగా నిర్వహించడం, కోడ్ అతిక్రమించకుండా పర్యవేక్షించేందుకు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉంటారు. నామినేషన్ల దాఖలు నుంచి ఫలితాల ప్రకటన వరకు అధికారులు, సిబ్బంది రోజుల తరబడి రేయింబవళ్లు డ్యూటీ చేయాల్సి ఉంటుంది. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువరించేంత వరకు బూత్ లెవల్ అధికారుల నుంచి జిల్లా ఎన్నికల అధికారి వరకు విశేష కృషి చేస్తారు.


నామినేషన్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, సబ్ కలెక్టర్ మనోజ్

నామినేషన్ల నుంచి షురూ..

నామినేషన్ల దాఖలు నుంచి ఎన్నికల డ్యూటీ మొదలవుతుంది. ప్రస్తుతం నామినేషన్ల నుంచి పోలింగ్‌కు అతి తక్కువ సమయం ఉండటంతో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పని చేస్తున్నారు. దాఖలైన నామినేషన్లు, వాటి పరిశీలన, ఉపసంహరణలు, గుర్తుల కేటాయింపునకు ఇలా ప్రతీది పూర్తి చేసి ఏరోజుకారోజే ఈ నీకి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పోలింగ్ తేదికంటే ముందురోజే సెంటర్‌కు వెళ్లి రాత్రే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల రోజున క్షణం తీరిక లేకుండా రాత్రి వరకు పని చేయాల్సి ఉంటుంది.

పర్యవేక్షణ అధికారులు వీరే...

సెక్టోరియల్ అధికారి

రెవెన్యూడివిజన్ పరిధిలోని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేందుకు సెక్టోరియల్ అధికారులను ఈసీ నియమించింది. ఆయా పోలింగ్ బూత్‌లలో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవడం వీరి బాధ్యత. అక్కడి పరిస్థితులను బట్టి ఆయా చోట్ల 144 సెక్షన్ విధించే అధికారం వీరు కలిగి ఉంటారు.

రిటర్నింగ్ అధికారి

ఎన్నికల నిర్వహణకు ఈసీ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమిస్తుంది. పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం, ఆ పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించడం, నామినేషన్ల ప్రక్రియ మొదలు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించడం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్డీవో స్థాయి అధికారే రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఉంటారు.

జిల్లా ఎన్నికల అధికారి

ప్రధాన ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ప్రతీ జిల్లా కలెక్టర్ ఎన్నికల ప్రధానఅధికారిగా వ్యవహరిస్తారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడం, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ కేంద్రాల్లో విధుల నిర్వహనకు అవసరమైన సిబ్బంది జిల్లా పోలీసు, అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం, తదితర కార్యక్రమాల్లో ఎన్నికల అధికారి పాత్ర ఎంతో ఉంటుంది.

పోలింగ్ కేంద్రంలో ఉండేది వీరే

ప్రిసైడింగ్ అధికారి

ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించి తిరిగి వాటిని భద్రపర్చడం వరకు వీరిదే బాధ్యత. వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తుంటారు. పోలింగ్ స్టేషన్‌లో జరిగే అన్ని కార్యక్రమాలకు ప్రిసైడింగ్ అధికారి పర్యవేక్షణలోనే జరుగుతాయి. పోలింగ్ సరళి, ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేస్తుంటారు.

సహాయ ప్రిసైడింగ్ అధికారి

ఓటరు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లగానే మొదట సహాయ ప్రొసైడింగ్ అధికారి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు), ఓటరు స్లిప్పును పరిశీలించి మార్కింగ్ కాపీలో నమోదు చేసుకుంటారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న ఏజెంట్లకు వినిపించేలా ఓటరు పేరు, వివరాలు చదువుతారు. వెల్లడించిన వివరాలను పోలింగ్ కేంద్రం లోని అభ్యర్థుల తాలూకు ఏజెంట్లు నమోదు చేసుకుంటారు.

మూడో అధికారి (ఓపీవో 1)

సహాయ ప్రిసెడింగ్ అధికరి నుంచి కొంత దూరంలో మూడో అధికారి ఉంటారు. ఓటరు చూపుడు వేలికి సిరా గుర్తు పెడ్తారు. అనంతరం ఓటరు రిజిష్టరుగా వ్యవహరించే ఫాం 17ఏలో వివరాలు నమోదు చేసుకుంటారు. రిజిష్టర్‌లో ఓటరు సంతకం లేదా వేలిముద్ర తీసుకొని ఓటరు స్లిప్ అందజేస్తారు.

నాలుగో అధికారి (ఓపీవో 2)

సిరా మార్కు రూఢీ చేసుకొని ఓటరు స్లిప్ తీసుకొని, బ్యాలెట్ పేపర్లు అందజేస్తారు. అనంతరం ఓటరు కంపార్టుమెంటులోనికి వెళ్లి తను ఎంచుకున్న అభ్యర్థి ఎదురుగా ఉన్న గుర్తుపై ముద్ర వేయాల్సి ఉంటుంది. రెండు బ్యాలెట్ పేపర్లపై ఓటేసి బ్యాలెట్ పేపర్లను వేరువేరుగా మలుచుకొని బయటకు వచ్చి బ్యాలెట్ బ్యాక్సులో వేసేలా చూడాల్సిన బాధ్యత నాలుగవ అధికారి చూసుకుంటారు.

బూత్ లెవల్ అధికారులు

ఓటరు లిస్టుల్లో చేర్పులు, మార్పులు, ఓటర్ల జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల మార్పునకు సహకరించడం వీరి బాధ్యత. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ప్రతిపాదిస్తారు. వీఆర్ఏలు, పంచాయతీ కారోబార్లు, అంగన్ వాడి కార్యకర్తలు బీఎల్‌వోలుగా ఉంటారు. పోలింగ్ కేంద్రం సమీపంలో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తారు.

పోలింగ్ ఏజెంట్లు...

అభ్యర్థులు వారి తరపున ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక ఏజెంట్‌ను నియమించుకోవచ్చు. పోలింగ్ ఏజెంట్ ఆ కేంద్రంలో ఓటరై ఉండాలి. ఫారం-10పై అభ్యర్థి సంతకంతో దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇస్తారు. వీరికి మరో రిలీవింగ్ ఏజెంట్‌ను పెట్టుకోవచ్చు. ఓటర్లను గుర్తించడంలో అధికారులకు ఏజెంట్లు సహాయం చేస్తారు. అనుమానం ఉండి అభ్యంతరం చెబితే పూర్తి విచారణ అనంతరం ఓటుకు అనుమతిస్తారు. లేని పక్షంలో ఓటు నిరాకరిస్తారు.

ఎన్నికల వేళ విస్తృత తనిఖీలు


బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

బెల్లంపల్లి, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం డాగ్‌స్క్వాడ్‌తో టూటౌన్ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆవరణతో పాటు ప్లాట్‌ఫాంలను డాగ్‌స్క్వాడ్‌తో క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల వద్ద బ్యాగ్‌లను తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఎలాంటి గొడవలు జరుగకుండా విస్తృత తనిఖీలు చేపడుతున్నామని ఎస్‌ఐ తెలిపారు. గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు ఎవరికైన కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

మంచిర్యాల క్రైం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని విస్మరించిన నేపథ్యంలో ఈశ్వరచారి ఆత్మహత్యకు పాల్పడడంపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంచిర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, అంజయ్య, శ్రీనివాస్, సూరన్న, పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

హాజీపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుడిపేట్‌లోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, కేవీ స్కూల్ ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ డాంగే, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

భీమిని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) :మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలలోని వీగాం గ్రామానికి చెందిన గాండ్ల సాయి కిరణ్‌తో పాటూ పలువురు యువకులు బీజేపీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనను మెచ్చి యేత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఏసీపీ


నెన్నెలలో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

నెన్నెల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమస్యాత్మక గ్రామాలైన ఖైలారం, నెన్నెలలో శుక్రవారం సాయంత్రం నెన్నెల ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో సాయుధ దళాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలల్లో పోలీసులపై నమ్మకం పెపొందించడం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తోడ్పాటునందించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగినవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల్లో అక్రమాలు డబ్బుల పంపిణీ, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, తాళ్లగురిజాల ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

భీమిని : గ్రామస్థులు అందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తాండూర్ సీఐ దేవయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నగుడిపేటలో గ్రామస్థులతో మాట్లాడారు.

గ్రామాల్లో సమస్యలు సృష్టించే వ్యక్తులు, శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులను, మద్యం, డబ్బు పంపిణీ చేసేవారిపై కఠిన చర్యల తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ ధైర్యంగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సై విజయ్ కుమార్‌లు ఉన్నారు.

ముగిసిన నామినేషన్లు..

(5వ పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీలు, 868 వార్డు సభ్యుల ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు కొనసాగింది. మూడో విడుతలో మొత్తం 102 సర్పంచ్ స్థానాలు, 868 వార్డు సభ్యుల స్థానాలకు దాఖలైన నామినేషన్ల సంఖ్య తేలాల్సి ఉంది.

ఆరు పంచాయతీలు ఏకగ్రీవం...

జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం ఆరు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి మండలం ముత్యంపేట, కొత్త మామిడిపల్లి, పాత మామిడిపల్లి, కొండాపూర్ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే జన్నారం మండలంలో లింగయ్యపల్లె, లోతొర్రె గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఆయా పంచాయతీల్లో కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో అధికారులు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల్లో ఏకగ్రీవం కోసం ప్రయత్నం చేసినప్పటికీ, చివరి నిమిషంలో బెడిసి కొట్టడంతో ఎన్నికలకు వెళ్లక తప్పనిసరి పరిస్థితులు నెలకొన్నాయి. రెండో విడతలో భాగం బెల్లంపల్లి నియోజకవర్గంలో నామినేషన్ల విత్‌డ్రా గడువు ఈ నెల 6వ తేదీ వరకు ఉంది. చెన్నూరు నియోజకవర్గంలో ఉప సంహరణ గడువు ఈ నెల 9వ తేదీ వరకు ఉంది.

కాగా పై రెండు నియోజక వర్గాల్లోనూ పెద్ద మొత్తంలో పంచాయతీలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు అనేకం ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో నామినేషన్ల ఉప సంహరణ పూర్తయితే తప్ప..

ఎన్ని పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి ఉంది.

నిజాయితీ చాటుకున్న కరాటే మాస్టర్

నస్పూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రహదారిపై దొరికిన పర్సును పోలీసులకు అందజేసి తన నిజాయితీ చాటుకున్నాడు కరాటే మాస్టర్. నస్పూర్ కాలనీలోని మార్కండేయస్వామి దేవాలయం సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డుపై కరాటే మాస్టర్ రంగా రమేష్‌కు పర్సు దొరికింది. వెంటనే ఆ పర్సును సీసీసీ నస్పూర్ పోలీసులకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. పోలీసులు పర్సును పరిశీలించగా అందులో క్రెడిట్ కార్డులు, ఏటీఎం కార్డులు, ఓటరు గుర్తింపు కార్డుతో పాటు 700 రూపాయల నగదు ఉన్నాయి. అందులో లభించిన ఆధారాల ప్రకారం వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన ఇప్ప రాకేష్‌గా గుర్తించి అతడిని పిలిపించి ఎస్సై ఉపేందర్ రావు చేతుల మీదుగా పర్సు అందజేశారు. కరాటే మాస్టర్‌ను ఎస్సై అభినందించారు.

విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత

లక్షెట్టిపేట, డిసెంబర్, 5(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు శుక్రవారం స్థానిక ఎస్సై గోపతి సురేష్ చేతులమీదుగా నాసా కిట్స్‌ని అందజేసారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి నాసా ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్షంలో నిర్వహించే టెస్టుల్లో మంచి ఫలితాలను సాదించాలని ఆకాంక్షించారు. అంతిరిక్షంపై చిన్న వయస్సు నుంచి అవగాహన పెంపొందిచుకుంటూ కొత్త పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. భూమి నివాసయోగ్యం కాని పరిస్థితుల్లో అంతరిక్ష వాతావరణంపై అవగాహన పెంచుకోవడం కోసం ఎంతగానో అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశ్విని, అకాడమిక్ డీన్ సుధీర్‌తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి


జైపూర్‌లో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రయ్య

జైపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని వేరు వేరుగా వారు సందర్శించారు. నామినేషన్‌లు వేసిన వ్యక్తుల పేర్లు, వివరాలను రిజిష్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులతో పాటు ఇద్దరి కంటే ఎక్కువ మించకుండా నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతించకూడదన్నారు. స్వీకరించిన నామినేషన్ పత్రాలను ఎప్పటికప్పుడు టీ పోల్‌లో నమోదు చేయాలని సూచించారు. వారి వెంట తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్య నారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, కార్యదర్శి సత్తయ్య పాల్గొన్నారు.

మూడో రోజు పోటా..పోటీగా..

మందమర్రిరూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం భారీగా నామినేషన్‌లు దాఖలయ్యాయి. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అందుగులపేట, సారంగపల్లి, పొన్నారం నామినేషన్ కేంద్రాల్లో రాత్రి వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుంది. నామినేషన్ కేంద్రాలను సీఐ శశిధర్‌రెడ్డి పరిశీలించి బందోబస్తులో ఉన్న పోలీసులకు తగు సూచనలు చేశారు.

చెన్నూరు : పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్‌ల ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది. చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్ కేంద్రాలకు అభ్యర్థులు రాగా వారికి టోకెన్‌లు ఇచ్చారు. దీంతో రాత్రి వరకు కూడా నామినేషన్‌లు కొనసాగాయి.

జైపూర్ : జైపూర్, ముదిగుంట, ఇందారం, శెట్‌పల్లి, వేలాల గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలకు సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులు పోటా పోటీగా నామినేషన్‌లు దాఖలు చేయడానికి వచ్చారు. సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ కేంద్రంలో క్యూలో అభ్యర్థులు ఉండడంతో రాత్రి వరకు ప్రక్రియ కొనసాగుతుందని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్ కుమార్, ఎస్‌ఐ శ్రీధర్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎన్నికల సిబ్బంది నామినేషన్‌ల స్వీకరణను పర్యవేక్షిస్తూ రిజిష్టర్‌లు, రశీదుల నిర్వహణను కట్టుదిట్టంగా చేపట్టారు.

కోటపల్లి : మండలంలోని 31 పంచాయతీలకు 8 క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా రాత్రి 9 గంటల వరకు కోటపల్లి సర్వాయిపేట, మల్లంపేట క్లస్టర్ కేంద్రాల్లోని పంచాయతీల నామినేషన్‌ల ప్రక్రియ మాత్రమే పూర్తి కాగా పారుపెల్లి, దేవులవాడ, సిర్సా నామినేషన్ కేంద్రాల్లో రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. సిర్సా కేంద్రంలో రాత్రి 9 తర్వాత కేంద్రంలో ఇంకా 21 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు వరుసలో నిలబడి ఉన్నారు.


సారంగపల్లిలోని నామినేషన్ కేంద్రంలో సాయంత్రం వరకు క్యూలో ఉన్న అభ్యర్థులు

భీమారం : మండలంలోని భీమారం, బూగురుపల్లి, ఖాజీపల్లి, మద్దికల్ నామినేషన్ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగింది. సాయంత్రం 5 గంటల లోపు కేంద్రంలో ఉన్న వారికి అధికారులు టోకెన్‌లు అందజేయగా వారు క్యూలో ఉన్నారు. నామినేషన్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది.

పోగొట్టుకున్న ఫోన్లు..పట్టేస్తున్న ఖాకీలు

- బాధితులకు భరోసా కల్పిస్తూ..
- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ..

జైపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఫోన్ పోగొట్టుకున్నారా అయితే భయపడాల్సిన పనేం లేదు. వెంటనే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి. సాధ్యమైనంత త్వరలో పోలీసులు మీ ఫోన్ మీకు అందించేలా చర్యలు చేపడతారు. 2022లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా పోలీసులు పోగొట్టుకున్న ఫోన్‌లను గుర్తించి రికవరీ చేస్తున్నారు. ఇలా ఏడాది కాలంలో జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్‌లలో దాదాపు 600లకు పైగా పోగొట్టుకున్న ఫోన్‌లను రికవరీ చేసి సంబంధిత యాజమానులకు అప్పగించారు.

-టెక్నాలజీ సహాయంతో...

ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేస్తే పోలీసులు టెక్నాలజీ ఆధారంగా ఫోన్‌లను రికవరీ చేస్తున్నారు. మొదటగా సీఈఐఆర్ పోర్టల్‌ను ఆయా పోలీస్‌స్టేషన్‌లకు అనుసంధానించారు. రామగుండం పోలీస్ కమిషనర్ సైబర్ క్రైమ్‌పోలీస్‌స్టేషన్ వీటన్నింటికీ నోడల్ కార్యాలయంగా పనిచేస్తుంది. ఈ పోర్టల్‌లో క్రైం ఇన్వెస్టిగేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తుంది. బాధితుడు తన ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, ఆధార్‌కార్డు వివరాలతో స్థానిక పోలీస్ స్టేషన్ చేయగానే ఈ వివరాలన్నీ సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఫోన్ మరొకరికి చేరి కొత్త సిమ్ కార్డు వేయగానే ఆ వివరాలు పోర్టల్‌లో ప్రత్యక్షం అవుతాయి. అవతలి వ్యక్తి సిమ్‌లు మార్చితే అన్ని వివరాలు కనిపిస్తాయి. సదరు ఫోన్ ఎవరి చేతిలో, ఏ రాష్ట్రంలో ఉందనే విషయం తెలిసిపోతుంది. పోలీసులు ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తారు.


పోగొట్టుకున్న ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందజేస్తున్న జైపూర్ ఎస్‌ఐ శ్రీధర్ (ఫైల్)

పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేయాలి
వెంకటేశ్వర్, ఏసీపీ, జైపూర్



ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనం జరిగినా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలి. సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి ఫోన్‌లను రికవరీ చేసి పోగొట్టుకున్న ఫోన్‌లను రికవరీ చేసి అందజేస్తాం. రూ. 10 వేల ఫోన్ నుంచి లక్ష రూపాయల విలువ గల ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు అందజేశాం. ఫోన్ కొన్నప్పుడు ఐఎంఈ నెంబర్‌ను భద్రపర్చుకోవాలి.

గుండెపోటుతో కరెస్పాండెంట్ మృతి

కాసిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని అక్షర స్కూల్ కరెస్పాండెంట్ ముడి మడుగుల శివకృష్ణ (42) శుక్రవారం తెల్లవారుజామున సోమగూడెంలోని తన ఇంట్లో గుండెపోటుతో మృతిచెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 4 గంటలకు ఛాతిలో నొప్పివస్తుందని కుప్పకూలిపోయాడు. కుటుంబీకులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆయన మృతితో ప్రైవేటు పాఠశాలలు సంతాపం ప్రకటించి బంద్ పాటించాయి.

మండల కేంద్రానికి చేరుకున్న బ్యాలెట్ బాక్సులు

కాసిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 14న జరగనున్న సర్పంచు, వార్డుసభ్యుల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బ్యాలెట్ బాక్సులు మండల కేంద్రానికి చేరుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల కోసం మండలంలో 190 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందుకు 228 బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి వచ్చాయని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ తెలిపారు. వీటిని బందోబస్తు మధ్య మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రపర్చినట్లు తెలిపారు.

నాటుసారా పట్టివేత

గంబీరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గంబీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మక్తానాయక్ తండాలో 5 లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్టు స్థానిక ఎస్‌ఐ అనిల్‌కుమార్ తెలిపారు. మక్తానాయక్ తండాకు చెందిన బలరాం గుడుంబా తయారు చేస్తున్నట్టు సమాచారం మేరకు తనిఖీలు చేయగా 5 లీటర్ల నాటుసారా లభ్యమైనట్టు ఎస్‌ఐ తెలిపారు. లభ్యమైన నాటు సారా సీజ్‌చేసి, బలరాంపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ వెల్లడించారు.



అతివలే కీలకం

- ఎనిమిది మండలాల్లో మహిళా ఓటర్లే అధికం
- అభ్యర్థుల ఎంపిక, వారి ఓట్లపై పార్టీల దృష్టి
- జిల్లాలో మొత్తం ఓటర్లు 3,53,895
- మహిళలు 1,77, 269, పురుషులు 1,76,606, ఇతరులు 20



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపోటములు నిర్ణయించే శక్తిగా మహిళలు నిలవనున్నారు. మొత్తం ఓటర్లలో పురుషుల కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. దీంతో అభ్యర్థులు అతివల ఓట్లు రాబట్టుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని ఎనిమిది మండలాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. హోరాహోరీగా సాగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో మహిళల ఓట్లు కీలకంగా మారాయి. దీంతో అన్ని పార్టీల అభ్యర్థులు ఆమె ఆశీస్సులపై దృష్టి పెడుతున్నారు.

జైనూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఫలితాలను ప్రభావితం చేసే సత్తా మహిళలకే ఉన్నట్లు ఓటర్ల లెక్కను బట్టి తెలుస్తోంది. జిల్లాలో పురుష ఓటర్లతో పోలిస్తే ఆమెదే పై చేయి కనిపిస్తోంది. మొత్తం 15 మండలాలకు గాను ఎనిమిది మండలాల్లో మహిళా ఓటర్లే ఎక్కువ. సర్పంచి స్థానాలకు పోటీ చేసే పురుష అభ్యర్థులు, వారికి మద్దతుగా నిలుస్తున్న పార్టీలు మహిళలను ప్రసన్నం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. మొదటి విడతలో భాగంగా ఐదు మండలాల్లో నామినేషన్ల ప్రక్రియ, ఉపసంహ రణ పూర్తియింది. దీంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రెండో విడత విడుతలోనూ నామినేషన్లు పూర్తయ్యాయి. ఉపసం హరణ గడువు శనివారంతో ముగియనున్నది. మూడో విడత నామినేషన్లు శుక్రవారంతో పూర్తయ్యాయి. బరిలో నిలిచే అభ్యర్థుల భవితవ్యం తేల్చేం దుకు 3,53, 895 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. వీరిలో 1,76,606 మంది పురుషులు, 1,77,269 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు.

● పోటీలోనూ వారే..

ఓటర్ల పరంగానే కాకుండా రిజర్వేషన్ల నేపథ్యంలో పాలనా పగ్గాలు చేపట్టేందుకు వారికే అవకాశాలు ఉన్నాయి. మొత్తం 335 సర్పంచ్ స్థానాల్లో 150 మహిళలకు కల్పించారు. ఇవే కాకుండా 185 స్థానాలు జనరల్‌కు కేటాయించారు. వీటిలోను వారు పోటి పడే అవకాశం ఉంటుంది. మొత్తం 2,874 వార్డు స్థానాల్లో 1276 మహిళలకు కేటాయించారు. 1,598 జనరల్ కావడంతో వాటిలోను పోటీ చేయవచ్చు. మహిళా ఓటర్లనను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ పార్టీలు పావులు కదుపుతున్నాయి. ముఖ్యంగా మహిళా సంఘాలను ఆకట్టుకునేలా వ్యూహ రచన చేస్తున్నారు. అధికార పార్టీ ఉచిత బస్సు, రుణ మాఫీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి వాటిని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునేలా ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మహిళల కోసం అమలు చేసిన పథకాలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల విఫలం వంటి వాటిని వివరిస్తోంది. బీజేపీ నేతలు కేంద్రంలో మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశ సుస్థిరత అంశాలను ఓటర్లకు వివరిస్తూ జిల్లాలో అత్యధిక స్థానాలు గెలుచుకునేలా యత్నిస్తోంది.

● ఎక్కడెక్కడ ఎక్కువ అంటే..

జిల్లాలోని ఎనిమిది మండలాల్లో అధికంగా ఉన్నా రు. ఆసిఫాబాద్‌లో 237, బెజ్జూర్- 362, దహెగాం 63, జైనూర్ 491, లింగాపూర్ 376, సిర్పూర్(టి) 147, సిర్పూర్(యు) 605, తిర్యాణి 418, చొప్పున పురుష లతో పోలిస్తే అధికంగా ఉన్నారు. అక్కడ ఫలితాలపై ప్రభావం చూపేది వారే. జిల్లాలో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే.. ఈ సారి భారీ సంఖ్యలో ఓటర్లు పెరిగారు. అప్పుడు మొత్తం ఓటర్లు 2,84,606 కాగా..ప్రస్తుతం 3,53, 895కు చేరింది. అంటే69,289మంది ఓటర్లు పెరిగినట్లు స్పష్టమవతోంది.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న యజమాన్యం

రెబ్బెన, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. రెబ్బెన మండలం గోలేటిలోని లక్ష్మీవేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌ను శుక్రవారం తహసీల్దార్ సూర్యప్రకాష్‌తో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. మిల్లులో కొనుగోలు విభాగం, తూకం యంత్రాలు, నిలువ సదుపాయాలు, రైతుల కోసం ఏర్పాటు చేసిన సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేట్టాలని మిల్లర్లకు సూచించారు. తూకం ప్రక్రియలో పారదర్శకత, ధరల నియంత్రణలో నిబంధనల పరకారం నడుచుకోవాలని చెప్పారు. రైతులు వచ్చే సరికి వెంటనే తూకం చేసి సరైన రేటు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనవసర ఆలస్యం, క్యూలైన్లలో గందరగోళం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మిల్లు యజమాన్యం సత్యనారాయణ, రవీందర్, దత్తయ్య, సాయి, భాస్కర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువపత్రాలు



ధ్రువపత్రాలు అందుకున్న ఏకగ్రీవమైన అభ్యర్థులు

వాంకిడి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని ధాబా, నవేగూడ గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల రిటర్నింగ్ అధికారులు ఖుద్బుద్దీన్, వినయ్‌కుమార్ ధ్రుపత్రాలు అందజేశారు. ధాబా గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా కోట్నక జంగుతో పాటు ఆరుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉపసర్పంచ్ కోసం ఎన్నికలు నిర్వహించగా చిక్రం భీంరావును వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్‌వో ఖుద్బుద్దీన్ తెలిపారు. నవేగూడ గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా మడావి శేఖుతో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్ కోసం శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా బెండారే మురళీధర్‌ను వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్‌వో వినయ్‌కుమార్ తెలిపారు.

ఆయకట్టుదారులు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వట్టివాగు ప్రాజెక్టు ఆయకట్టుదారులు శుక్రవారం నుంచి మార్చి 31 వరకు నీటి విడుద కోసం నిర్ణయించిన 115 రోజుల వారబందీని సద్వినియోగం చేసుకోవాలని వట్టివాగు ఏఈ పవన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు కాలువల పూడిక తీతలకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. త్వరలో నే కాలువలో పూడిక తీత పనులు ప్రారంభమవుతాయని పేర్కొ న్నారు. ప్రస్తుత యాసంగికి వ్యవసాయ శాఖ అధికారులు నిర్దేశించిన దానికి ప్రకారం వరి పంట కాకుండా అరుతడి పంటలను వేయాలని సూచించారు. రైతులు ఇతర రైతులకు ఇబ్బంది కాకుండా వారబందీ ప్రణాళికలను పాటిస్తూ నీటిని వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థికి అభినందన

కాగజ్‌నగర్ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి చిరంజీవి అగ్నివీర్ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం పలువురు అభినందించారు. కళాశాలలో బీఏ డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న చిరంజీవి ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలో తన శిక్షణ పూర్తి చేసుకున్నాడు. త్వరలోనే విధుల్లో చేరబోతున్న విద్యార్థిని శుక్రవారం కళాశాలకు రాగా ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నరసింహం లెక్చరర్లు అభినందించారు.

వివరాలు అందజేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిధిలోని సీపీఎస్ ఉద్యోగులు తమ ఎస్2 ఫారం ధ్రువీకరించి సంబంధిత ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి భానుమతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్‌లో లాగిన్‌లో మొబైల్ నంబరు, పాన్‌కార్డు, ఈ-మెయిల్, నామినేషన్ వివరాలు సరిగ్గా ఉన్నాయా లేదో పరీక్షించుకొని అవరమైన మార్పులు చేపట్టాలని సూచించారు.

నామినేషన్ కేంద్రాలను పరిశీలించి.. సూచనలు చేసి..



తిర్యాణిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

తిర్యాణి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పటు చేసిన పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర దీపక్ తివారి శుక్రవారం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలోని గిన్నెధరి, తిర్యాణి మండల కేంద్రంలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందించే ఎన్నికల సామగ్రిని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా మూడో దశ ఎన్నికలను నిర్వహించడానికి ప్రణాళికను రూపొందించామని తెలిపారు. దూరమున్న పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని పంపించడానికి పారెస్టు వాహనాలను వాడుతున్నామని అన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్న ప్రజలను తరలించడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. ఇబ్బందులు కలుగంకుండా చూస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో మల్లేష్, ఎంపీవో ప్రశాంత్, ఏఈ సువాస్, నీతి ఆయోగ్ ప్రత్యేకాధికారి బాలరాజు, సిబ్బంది ఉన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరట్ భవన సముదాయంలో గల వీసీ హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం పోలింగ్ అదనపు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలలో నిర్వహించనున్న సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నికల కోసం పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ అధికారులను కేటాయించామని చెప్పారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగనీయొద్దని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీవో భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఎన్ఐసీ ఇన్‌చార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

కౌటాల(చింతలమానేపల్లి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జెల్లా సత్తన్న కుమారుడు జెల్ల అనిల్ ఆర్మీజవాన్‌గా పూర్తి శిక్షణ పొంది తన స్వగ్రామానికి రావడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకై మారుమూల ప్రాంతమైన డబ్బా నుంచి మొట్ట మొదటి సారిగా ఇండియన్ ఆర్మీలో దేశ సేవకై వెళ్తున్న జెల్ల అనీల్‌ను అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు వెంకట్

కెరమెరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఈ నెల 11 నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల పరిశీలకులు వెంకట్ శుక్రవారం గోయగాం, కెరమెరి, మోడి తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కార్యదర్శులు మురళీధర్, గణేశ్ తదితరులు ఉన్నారు.

108లో ప్రసవం



శిశువును అందజేస్తున్న 108 సిబ్బంది

సిర్పూర్(టి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన గర్భిణి గౌర్కర్ బేబీకి శుక్రవారం పురిటి నొప్పులు అధికం కావడంతో కుటుంబ సభ్యులకు 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది గర్భిణీని కాగజ్‌నగర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోని వెంపల్లి గ్రామ సమీపంలో 108లోనే పురిటి నొప్పులు అధికమై మగబిడ్డకు జన్మనిచ్చింది. వెంటనే తల్లిబిడ్డలను కాగజ్‌నగర్‌కు తరలించగా తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

పులి అడుగులు గుర్తింపు



వార్దా నదిలో గుర్తించిన పులి అడుగులు

కౌటాల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని వార్దా నదిలో శుక్రవారం పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ధరూర్ గ్రామ సమీపంలోని వార్ద నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. పులి అడుగులు వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్దా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతుల చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పులి అనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

పెద్దసిద్దాపూర్‌లో ఇల్లు దగ్ధం

బెజ్జూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దసిద్దాపూర్ గ్రామానికి చెందిన సిడాం రవి ఇల్లు గురువారం రాత్రి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. కుటుంబ సభ్యులు దేవుడి చిత్రపటాల వద్ద దీపం వెలగించారు. దీపం కింద పడి మంటలు వ్యాపించడంతో ఇల్లు కాలిపోయింది. ఇరుగుపొరుగు వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలి పోయింది. సుమారు లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. శుక్రవారం తహసీల్దార్ రామ్మోహన్, ఆర్ఐ సిద్దప్ప సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రత



స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈవీఎం యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద పటిష్ట మైన భద్రాత చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వెంక టేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర డేవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుతో కలసి శుక్రవారం సంద ర్శించి బందో బస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందో బస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించనున్నారని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎన్నికల విభాగం అధికారులు తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేతుల మీదుగా సినిమా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ వీరుల చరిత్ర బయటికి తీసుకు రావడం కోసం దొడ్డి కొమురయ్య సినిమాని నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ చిత్రం గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ వీరుల చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు పాటుపడాలని కోరారు. విద్యార్థులు సైతం వీటిని తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సినీ నిర్మాణ కమిటీ సహ నిర్మాత శ్రీనివాస్, కమల, సాయికృష్ణ, వినోద, పద్మ, శంకర్, ఇస్తారి, తిరుపతి, పోచయ్య, వెంకటేష్, షేక్ అబ్దుల్ రెహమాన్, బాలాజీ, రాము, ప్రణయ్, సంధ్య గౌడ్, జయగౌరి, అంజలి, సరస్వతి, సురేఖ, ఉమేందర్, మురళీ, సుభాష్, సత్యనారాయణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల నాకాబందీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆసిఫాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రధాన ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులపై పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, గంజాయి, మద్యం, బెట్టింగ్ కార్యకలాపాలు వంటి నేరాలను అరికట్టేందుకు ఈ నాకాబందీ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు అప్రమత్తంగా పని చేయాలని ఎస్పీ బృందాలకు సూచించారు.

10 నుంచి సదరం శిబిరాలు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 10వ తేదీ నుంచి సదరం శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10న కంటి చూపు, 12న ఎముకలు, 13న మానసిక వైకల్యం, 19న ఎముకలు, 20న రక్తస్రావ రుగ్మత, సికిల్‌సెల్, తలసేమియా, హిమోఫిలియా ఉన్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. 23న మూగ, చెవిటి, 29, 30, 31న ఎముకల లోపం గల వారికి పరీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సరైన సమయంలో డ్యూటీకి రావాలని, అన్నారు. ఒక వేళ మూడు రోజుల సరైన సమయంలో డ్యూటీకి రాని ఎడల ఆ ఉద్యోగి ఒక రోజు సీఎల్ కింద పరిగణిస్తామన్నారు. ఎవరికి జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో తీసుకున్నారో వారే సరైన సమయంలో కార్యక్రమంలో నీ పని, నీ రిపోర్టుని వంద శాతం అయ్యేట్లు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్‌వైజర్, హెచ్ఈఓ, సీహెచ్ఓ, డీఎస్ఓ, డిప్యూటీ డీఈఎంవో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.